

@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం 29, మార్చి 2024 | పేజిలు: 04

# బీఆర్ఎస్‌లో కలకలం

- కారు దిగనున్న కడియం, కేకే, అల్లోల, గడ్డం అరవింద
- సీనియర్ నేత కె.కేశవరావు గుడ్‌బై
- కేసీఆర్‌ను కలిసి తన అభిప్రాయం వెల్లడించిన కేకే
- రేపు రేవంత్ ఇంటికి.. అనంతరం సోనియా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరే అవకాశం
- అనూహ్యంగా వరంగల్ బరినుంచి తప్పుకున్న కడియం కావ్య
- కడియం శ్రీహరి, కావ్య కూడా త్వరలో కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం!

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి 28:** లోక్‌సభ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్‌లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఆ పార్టీ సెక్రటరీ జనరల్, పార్లమెంటరీ పార్టీ నాయకుడు కె.కేశవరావు గుడ్‌బై చెప్పి త్వరలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు ప్రకటించారు. అలాగే వరంగల్ లోక్‌సభ స్థానం అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటించాక కూడా బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. బీఆర్ఎస్ తరఫున పోటీ చేసేందుకు టికెట్ దక్కించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య హఠాత్తుగా బరి నుంచి తప్పుకున్నారు. కడియం శ్రీహరి, కావ్య కూడా త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు సమాచారం. కడియం శ్రీహరి వరంగల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. కీలక నేతలు వరుసగా పార్టీకి గుడ్‌బై చెబుతుండటం, చివరకు టికెట్ దక్కించుకున్న వారు సైతం వేరే పార్టీలోకి వెళుతుం డటం బీఆర్ఎస్‌లో కలకలం సృష్టిస్తోంది. మిగతా 2లో..



## ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

- ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి
- అధికారం పోయినా బుద్ధిరాని బిఆర్ఎస్ నేతలు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి28:** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భారాసను ఓడించి శిక్ష విధించినా ఆ పార్టీ నేతలు అహంకారాన్ని వీడటం లేదని భాజపా ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియంతృత్వాన్ని పాటించే వాళ్లు నీడను కూడా నమ్మరన్నారు. కేసీఆర్ కూడా ఎవరినీ నమ్మలేదని.. అందుకే రాజకీయ, మీడియా ప్రముఖులపై ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. కేంద్ర హోం శాఖ అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారు. మిగతా 2లో..

## పరిశ్రమలొస్తేనే ఉపాధి అవకాశాలు

- త్వరలో సెగ్మెంట్‌కు సిమెంట్ ఫ్యాక్టరీ
- కొడంగల్ భూముల ధరకు కోకాపేటంత పెరగాలె
- పట్టాభూములకు మాదిరిగా అసైన్డ్ ల్యాండ్స్ కూ పరిహారం
- అద్దమోలె మెరువాలె.. ఆదర్శంగా నిలువాలె
- ముఖ్య నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, కొడంగల్-మార్చి28:** కొడంగల్ మరో కోకాపేట కావాలన్నదే తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదర్శంగా కొడంగల్‌ను తీర్చిదిద్దుతానని ప్రకటించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరగాలంటే రైతులు భూములు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్స్ అఫీషియో మెంబర్ హోదాలో కొడంగల్‌లో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కోకాపేటలో ఎకరం వంద కోట్లకు ఎందుకు పలికిందంటే అక్కడ అభివృద్ధి జరిగినందునే అన్నారు. కొడంగల్‌లో భూముల ధరలు కూడా కోకాపేటంత పెరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే మిగతా 2లో..



వివరాలు 02లో..

## 99.86శాతం పోలింగ్

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU



## కేజ్రీవాల్‌కు 4రోజుల కస్టడి

- ఏప్రిల్1న కోర్టు ముందు ప్రవేశ పెట్టాలని ఆదేశం
- దేశం ముందు ఆప్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం
- ఇదంతా రాజకీయ కుట్ర అన్న కేజ్రీవాల్

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మార్చి 28:** ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ కస్టడీని ఢిల్లీ న్యాయస్థానం మరో నాలుగు రోజుల పాటు పొడిగించింది. ఏప్రిల్ 1వరకు ఆయన్ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం వెల్లడించింది. గతంలో విధించిన ఏడు రోజుల కస్టడీ గురువారంతో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట హాజరుపరిచారు. మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఇంకా విచారించేందుకు మరో 7 రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరగా.. నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 11గంటలకు తమ ఎదుట హాజరు పరచాలని ఆదేశించారు. కేజ్రీవాల్‌ను విచారించే సమయంలో ఐదు రోజులు స్టేట్‌మెంట్‌లను రికార్డు చేశామని.. ఆయన దాటవేత సమాధానాలను చెబుతున్నారని ఈడీ ఆరోపించింది. డిజిటల్ మిగతా 2లో..

## ఇంటర్ కాలేజీలకు సెలవులు

**– 30 నుంచి మే 31 వరకు సెలవులు**

**– ఇంటర్ బోర్డు ప్రకటన**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి28:**

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెలవులపై కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఇంటర్ కాలేజీలకు సెలవులు ప్రకటించింది. మార్చి 30వ తేదీ నుంచి అన్ని ఇంటర్ కాలేజీలకు సెలవులు ప్రకటించింది. ఇంటర్ బోర్డ్ ప్రకటన ప్రకారం.. మార్చి 30వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు సెలవులు ఉంటాయి. మళ్లీ జూన్ 1వ తేదీన కాలేజీలు తెరుచుకుంటాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ ఇంటర్ కాలేజీలకు ఈ సెలవులు వర్తిస్తాయని ప్రభుత్వం తెలిపింది. ఇంటర్ బోర్డు ఆదేశాలను పాటించకుండా.. ఏ కాలేజీ అయినా విద్యార్థులకు క్లాస్‌లు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అధికారులు. వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ బోర్డు ఆదేశాలకు అనుగుణంగా అడ్మిషన్ల పక్రియ చేపట్టాలని ఆదేశించింది ఇంటర్ బోర్డు. అడ్మిషన్ల కోసం తేదీలను ప్రకటించినప్పుడే ప్రవేశాల పక్రియ చేపట్టాలని స్పష్టం చేసింది ఇంటర్ బోర్డు.

## ఇది కాంగ్రెస్ తెచ్చిన కరవు

**– రైతులు ఆగమైపోతున్నా పట్టింపులేదు:కెటిఆర్**

**నేటి ఫోకస్ న్యూస్, సిరిసిల్ల-మార్చి 28:**

కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య విధానాల వల్ల రైతులు ఆగమైపోతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సారంపల్లిలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను కేటీఆర్ పరిశీలించారు. పంటల నష్టంపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతుల్లో భరోసా నింపడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పటిరకు చేయలేదని విమర్శించారు. రైతుబంధుకు కేసీఆర్ సర్కార్ రూ.7 వేల కోట్లు సిద్ధంచేసిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పంటసాయాన్ని ఆపిందని చెప్పారు. తాము రైతుల కోసం ఉంచిన డబ్బులను కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చిందన్నారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, చివరికి వారిని కూడా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను రిపేర్ చేయడానికి రేవంత్ రెడ్డికి చేతకావడం లేదని విమర్శించారు.



## సిజెఐతో సిఎం రేవంత్ భేటీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి 28:**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని తాజ్‌ఫలక్‌నుమాలో సీజేఐతో భేటీ అయ్యారు. రాజేంద్రనగర్‌లో బుధ వారం జరిగిన నూతన హైకోర్టు నిర్మాణానికి సీజేఐ డీవై చంద్రచూడ్ శంకు స్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీజేఐని సీఎం రేవంత్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణం గురించి వారి మధ్య కాసేపు చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది.

## టిక్కెట్ రాకపోవడంతో ఎంపి మనస్తాపం

**– ఆత్మహత్యాయత్నం, చికిత్స పొందుతూ మృతి**

**నేటి ఫోకస్ న్యూస్, కోయంబత్తూర్-మార్చి28:**

లోక్‌సభ ఎన్నికల ముందు తమిళనాడులో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఈరోడ్ ఎంపీ, ఎండీఎంకే నేత గణెళిశమూర్తి (77) కన్నుమూశారు. ఎన్నికల్లో టికెట్ దక్కకపోవడంతో ఇటీవల ఆయన ఆత్మహత్యకు యత్నించాడు. కోయంబత్తూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకే కూటమిలో ఎండీఎంకే కు ఈరోడ్ స్థానం దక్కింది. అక్కడి నుంచి గణెళిశమూర్తి ఉదయించే సూర్యుడి (డీఎంకే) గుర్తుపైనే పోటీ చేసి విజయం సాధించారు. అయితే, ప్రస్తుత ఎన్నికల్లో కూటమి సర్దుబాట్లలో భాగంగా ఎండీఎంకేకు తిరుచ్చి కేటాయించగా.. అక్కడి నుంచి దురైవైగోను పార్టీ తమ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో గణెళిశమూర్తి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలోనే మార్చి 24న ఉన్నట్టుండి ఆయన అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రిలో చేర్చారు. విషపూరిత ట్యాబ్లెట్లు మింగి ఎంపీ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆ తర్వాత పార్టీ వర్గాలు వెల్లడించాయి. గత నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన.. ఈ ఉదయం పరిస్థితి విషమించడంతో కన్నుమూసినట్లు పోలీసులు వెల్లడించారు. ఆత్మహత్యగా కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు. 1947 జూన్‌లో జన్మించిన గణెళిశమూర్తి.. 1993లో ఎండీఎంకే ప్రారంభమైనప్పటి నుంచి ఇదే పార్టీలో ఉన్నారు. 1998లో తొలిసారిగా పళని లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి శాసనసభ సభ్యుడిగా వ్యవహరించిన ఆయన.. 2009లో ఈరోడ్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014లో ఓటమి పాలై, గత ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి దాదాపు 2లక్షల భారీ మెజార్టీతో మరోసారి విజయం సాధించారు. 2016లో పార్టీ కోశాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

# బీఆర్ఎస్‌లో కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ నుంచి పలువురు కీలక నేతల నిష్క్రమణలు కొనసాగుతుండగా.. తాజాగా పార్టీ సెక్రెటరీ జనరల్, పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవ రావు (కేకే) కూడా అదే బాట పట్టారు. 'కాంగ్రెస్ పార్టీ నాకు సొంత ఇల్లు లాంటిది. నేను పుట్టింది, పెరిగింది కాంగ్రెస్‌లోనే. 53 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ లోనే పని చేశా. ఆ పార్టీలోనే చనిపోవాలనుకుంటున్నా. తీర్థయాత్రలకు వెళ్లినవారు ఎప్పటికైనా ఇంటికే చేరతారు. 84 ఏళ్ల వయసులో నేను కూడా నా సొంత ఇల్లు కాంగ్రెస్‌లో చేరతా..' అని కేకే గురువా రం నాడిక్కడ మీడియాకు చెప్పారు. అంతకుముందు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తో కేకే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అర్ధాంతరంగా ముగిసినట్లు సమాచారం కాగా..ఆ తర్వాత బంజారాహిల్స్ నివాసంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు.

**తెలంగాణ కోసం బీఆర్ఎస్‌లో చేరా**

'బీఆర్ఎస్‌లో నేను పని చేసింది పదేళ్లు మాత్రమే. తెలంగాణ కోసమే బీఆర్ఎస్‌లో చేరా. కానీ కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ ఇచ్చింది. నేను మొదటి సారి కాంగ్రెస్ రెండో ప్రాధాన్యత ఓట్లతోనే రాజ్యసభకు ఎన్నికయ్యా. ప్రస్తుతం నేను బీఆర్ఎస్‌కు ఇంకా రిజైన్ చేయలేదు. నా కూతురు చేరిన రోజే నేను కాంగ్రెస్‌లో చేరబోవడం లేదు. ఏ రోజు చేరేదీ తేదీ ఖరారు అయిన తర్వాత చెబుతా..' అని కేకే చెప్పారు.

**నేను బీఆర్ఎస్‌లో ఉండి చేసేదేమీ లేదు**

'కేసీఆర్ నాకు చాలా గౌరవం ఇచ్చారు. నాకు కూడా ఆయనపై గౌరవం ఉంది. బీఆర్ఎస్ నేతలు, కార్య కర్తలు బాగా సహకరించారు. కానీ సుదీర్ఘ కాలం కాంగ్రెస్‌లో పనిచేశా. పీసీసీ అధ్యక్ష పదవి మొదలు కొని రాజ్యసభ వరకు నాకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు ఇచ్చింది. ప్రస్తుతం రాజకీయ చరమాంకంలో ఉన్న నేను బీఆర్ఎస్ పార్టీలో ఉండి కూడా చేసేదేమీ లేదు.

కేసీఆర్‌కు కూడా ఇదే చెప్పా. బీఆర్ఎస్‌కు సంబంధించిన అంశాలపై కూడా ఆయనతో మాట్లాడా. కవిత అరెస్టుతో పాటు పార్టీ అంతర్గత అంశాలపైనా చర్చ జరిగింది. కవితను అక్రమంగా అరెస్టు చేశారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగాలని అనుకుంటున్న నా కుమారుడు విప్లవ్ నిర్ణయం మంచిదే..' అని కేశవరావు అన్నారు.

పార్టీ మారే విషయంలో తన తండ్రి కేశవరావు, సోదరి విజయలక్ష్మి తీసుకునే నిర్ణయాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని కేకే కుమారుడు విప్లవ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్‌లో చేరే విషయంపై వారు స్పష్టత ఇచ్చిన తర్వాతే, దానిపై తన అభిప్రా యం వెల్లడిస్తానని చెప్పారు. తాను మాత్రం పార్టీ మారే ప్రసక్తే లేదని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్‌కు గట్టి మద్దతుదారుడినని, కేసీఆర్ నాయకత్వంపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెప్పారు. కేసీఆర్ ప్రభు త్వంలో విప్లవ్‌కుమార్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేయడం తెలిసిందే. కేసీఆర్‌తో భేటీ తర్వాత కేకే బంజారాహిల్స్ లోని తన నివాసానికి చేరుకున్నారు. ఆ తర్వాత మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి కేకేతో భేటీ అయ్యారు. ఇంద్రకరణ్‌రెడ్డి కూడా త్వరలో కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమైన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. కాగా ఇంద్రకరణ్‌రెడ్డి, అరవింద్‌రెడ్డితో పాటు కేకే కుమా ర్తె, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి ఈనెల 30న కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం.

# 99.86 శాతం పోలింగ్

- **1439 మందిలో.. 1437 మంది ఓటేశారు..**
- **మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రశాంతం**

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబ్‌నగర్-మార్చి 28:**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 పోలింగ్ కేంద్రాల్లో గురువారం.. 1439 మంది ఓటర్లకు గాను 1437 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో పోలింగ్ శాతం 99.86గా నమోదైంది. 8 పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం సభ్యులు ఓటు వేయగా నాగర్‌కర్నూలు కేంద్రంలో బిజినేపల్లి మండలం గుడ్లనర్వ ఎంపీటీసీ సభ్యురాలు శారదమ్మ అమెరికాలో ఉండడంతో ఓటేయలేకపోయారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంతన్‌గోడ్‌కు చెందిన సుమిత్ర పోలింగ్‌లో పాల్గొనలేదు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా మొదటి రెండు గంటలు మందకొడిగా సాగింది. గోవా, హైదరాబాద్, కర్ణాటక తదితర ప్రాంతాల్లో క్యాంపులకు వెళ్లిన ప్రజాప్రతినిధులు 11 గంటల తర్వాత పోలింగ్ కేంద్రాలకు రావడంతో మధ్యాహ్నం 2 గంటలకల్లా మెజారిటీ పోలింగ్ పూర్తయింది. క్రాస్ ఓటింగ్ ద్వారా గట్టెక్కుతామని కాంగ్రెస్ భావిస్తుంటే, బీఆర్ఎస్ మాత్రం ఎంత క్రాస్ ఓటింగ్ అవుతుందోనని ఆందోళన చెందుతోంది. లోక్‌సభ ఎన్నికల ముంగిట ఈ పోలింగ్ జరుగుతుండడంతో గెలుపుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ ఎన్నిక కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు భారీగా ఖర్చు చేశారు. తాయిలాలు, క్యాంపులకు రూ.కోట్లలో వెచ్చించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను అధికారులు మహబూబ్‌నగర్‌లోని కాలేజీకి తరలించారు. ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఉదయం పోలింగ్ ప్రారంభమైన తర్వాత బీఆర్ఎస్ తరఫున రెండున్నర తులాల గోల్డ్ కాయిన్స్ పంచారని ప్రచారం జరగ్గా కాంగ్రెస్ తరఫున బీఆర్ఎస్ సభ్యులకు కూడా డబ్బులు ముట్టాయని వదంతులు వ్యాపించాయి. గద్వాల పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి, స్థానిక సీఐకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మహబూబ్‌నగర్ కలెక్టర్ రవి గుగులోత్, అన్ని జిల్లాల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తన ఎక్స్ అఫీషియో ఓటును కొడంగల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కొడంగల్ చేరుకున్న ఆయన ఓటు వేసిన తర్వాత లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్‌లో, ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాలు, జిల్లా కేంద్రాల్లో తమ ఎక్స్ అఫీషియో ఓటు వేశారు. ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అనూహ్యంగా షాద్‌నగర్‌లో ఓటు వేశారు.

## బిల్‌గేట్స్‌తో ప్రధాని భేటీ

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మార్చి 28:**

ఒకరేమో ప్రపంచ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్.. మరొకరకు భారత దేశాన్ని డిజిటల్ ఇండియాగా తీర్చిదిద్దుతున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. వీరిద్దరి మధ్య జరిగే సంభాషణ ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది కదూ! తాజాగా ఈ అద్భుత సంఘటనకు ఢిల్లీ వేదికగా మారింది. ఇటీవల భారత పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన బిల్‌గేట్స్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య అంశాలపై చర్చ సాగింది. మోదీ, బిల్‌గేట్స్‌ల మీటింగ్‌కు సంబంధించిన వీడియోను విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి సంభాషణకు సంబంధించిన ట్రైలర్ వీడియోను విడుదల చేశారు. పూర్తి వీడియోను శుక్రవారం రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు ఈ గ్లింప్స్ చూస్తే ఇరువురి మధ్య పలు కీలక అంశాలపై చర్చ జరిగినట్లు స్పష్టమవుతోంది.

# పరిశ్రమలొస్తేనే ఉపాధి అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి..)

అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, కొడంగల్ ను అద్దమోలె మెరిపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా కొడంగల్ ను నిలుపుదామని అన్నారు. పట్టా భూములకు ఎంత పరిహారం ఇస్తామో.. అసైన్డ్ ల్యాండ్స్ కు కూడా అంతే ఇస్తామని, ఈ విషయాన్ని తాను అధికారులకు చెప్పినట్టు సీఎం తెలిపారు. కొడంగల్ లో అభివృద్ధి జరగకపోవడంతోనే ప్రజలు తాండూరు, రాయిచూర్, పరిగి, హైదరాబాద్, మహబూబ్ నగర్ కు పోతునారని, ఇక్కడ అభివృద్ధి చేసుకుంటే ఆ పట్టణాల వాళ్లే మన దగ్గరకు వస్తారని అన్నారు. తనను కొడంగల్ ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, తాను రాకున్నా 33 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చి గెలిపించి అసెంబ్లీకి పంపారని, ముఖ్యమంత్రిని అయి వచ్చానని అన్నారు. మనకు వచ్చిన అవకాశాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగిద్దామని చెప్పారు. నారాయణపేట?కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకునీళ్లు ఇచ్చుకునే ప్రయత్నం జరుగుతుందన్నారు. కొడంగల్ ను అద్దమోలె మెరిసేలా తీర్చిదిద్దుదామని అన్నారు

# కేజ్రీవాల్‌కు 4రోజుల కస్టడీ

(మొదటి పేజీ తరువాయి..)

పరికరాల పాస్‌వర్డ్‌లను ఆయన వెల్లడించలేదని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. అదే సమయంలో మరో ముగ్గురు వ్యక్తుల వాంగ్మూలాలను సైతం రికార్డు చేసినట్లు తెలిపింది. అంతకముందు కేజ్రీవాల్ స్వయంగా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఈ కేసులో తన పేరును నలుగురు సాక్షులు మాత్రమే ప్రస్తావించారని.. ఒక సీఎంను అరెస్టు చేసేందుకు ఆ వాంగ్మూలాలే సరిపోతాయా? అని 'ఈడీ'ని ఉద్దేశించి ప్రశ్నించారు. దేశం ముందు 'ఆప్'ను ఓ అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. మార్చి 21న కేజ్రీవాల్‌ను 'ఈడీ' అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దిల్లీ మద్యం విధానం కేసు 'రాజకీయ కుట్ర' అని.. దీనికి ప్రజలే సమాధానం చెబుతారని సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్తున్న సమయంలో అక్కడున్న విలేకరులతో ఆయన ఈవిధంగా వ్యాఖ్యానించారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో హార్డ్ డిస్కులు, సమాచారాన్ని ధ్వంసం చేశారు. రెండో, మూడో ఫోన్ ట్యాపింగ్‌లు జరిగితే జరగవచ్చని కేటీఆర్ అంటున్నారు. దీనికి మూల కారకులు కేసీఆర్, కేటీఆర్ అని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి దీనిపై సీబీఐ విచారణ చేయించాలన్నారు. మద్యం కుంభకోణంలో కవిత పాత్ర ఉంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల్లో ఆ కుటుంబానికి ప్రమేయం ఉందన్నారు. తెలంగాణ సంపదను దోచకున్న వారికి శిక్ష పడాలని ప్రజలు కోరుకుంటున్నారు. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కదలలేదు. సచివాలయానికి ఒక్కసారి కూడా వెళ్లలేదు. గత ప్రభుత్వంలో ప్రతి పథకంలో స్కామ్‌లు చేశారు.. కమిషన్లు తీసుకున్నారు. ప్రశ్నించే వారిని బెదిరింపులకు గురిచేశారు. నియంతృత్వ పోకడలతో పాలన సాగించారని లక్ష్మణ్ మండిపడ్డారు. కక్ష సాధింపులో భాగంగా పలువురిపై ఫోన్ ట్యాపింగ్ చేశారు. అసెంబ్లీ, ఉప ఎన్నికల సమయంలో రాజకీయంగా లబ్ది పొందేందుకు ప్రయత్నిచారు. ఈ కుంభకోణంలో కొంత మంది పోలీసు అధికారులు ఏ రకంగా అక్రమార్జనకు పాల్పడ్డారో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించింది. ఇది తీవ్రమైన నేరం అని లక్ష్మణ్ ఆరోపించారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఈ తరుణంలో పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ తరుణంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.. కేటీఆర్ మాటలను బట్టి.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బహిరంగంగానే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శించారు. ఈ రెండు పార్టీల పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. పోలీసులేమో నేతలు చెప్తే ఫోన్ ట్యాపింగ్ చేశామని అంటున్నారని.. కెటిఆర్ ఒక్కరిద్దరి ఫోన్లు ట్యాప్ అయ్యి ఉండొచ్చు అని మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకుండా.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటివి వాటిని తెర మీదకి తెస్తున్నారనే అనుమానం కల్గుతుందన్నారు. బీఆర్ఎస్ అవినీతి ఎక్కడ బయట పడతాది అనే అభద్రత భావంతో కేటీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ఉప ఎన్నిక ల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేసారంటూ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కి మూల కారణం కేసిఆర్ అని కాంగ్రెస్ చెప్తుందని.. దీని వెనకాల ఉన్న వారందరూ బయటికి రావాలంటే ఈ కేసును సీబీఐకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఎంక్వయిరీకి అప్పజెప్పి రేవంత్ లీకువీరుడు కాదు గ్రీకువీరుడు అని నిరూపించుకోవాలన్నారు.. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందో లేదో విచారణ జరిపి తేల్చాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే.. ఇదే కేసు విషయంలో కీలక విషయాలను బయట పెట్టాలని రఘునందనరావు కూడా డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి కూడా తన ఫోన్ ను ట్యాపింగ్ చేశారని ఏకంగా డీజీపీకి ఫిర్యాదు చేశారు.

# నారావారి పాలన రాకుండా సిద్ధపడండి

**– చంద్రబాబుకు ఓటేస్తే మరో పదేళ్లు వెనక్కి**

**– జిత్తులమారి చంద్రబాబు మాటలు నమ్మొద్దు**

**– మోసాల బాబుకు ఇవే చివరి ఎన్నికలు కావాలి**

**– నంద్యాల మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు**

**నేటి ఫోకస్ న్యూస్, నంద్యాల-మార్చి28:**

నారా వారి పాలన రాకుండా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే పదేళ్లు వెనక్కిపోతాం అని హెచ్చరించారు. జిత్తులమారి చంద్రబాబును ఓడించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా నంద్యాల బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. గతంలో చంద్రబాబు, అబద్దాలు, మోసాలు చూశాం. బాబు కూటమిని ఓడించేందుకు మీరంతా సిద్ధమా?. చంద్రబాబు జిత్తులమారి, పొత్తులమారి.. నరకాసురుడు, రావణుడు, దుర్యోధనుడు కలిశారంటూ దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఓటేస్తే పదేళ్లు వెనక్కిపోతాం. ఎవరి పాలనలో మంచి జరిగిందో మీరే ఆలోచించండి. ఈ ఎన్నికల్లో మీ కుటుంబ భవిష్యత్ ఆధారపడి ఉంది. ఈ ఎన్నికలు మోసాల బాబుకు చివరి ఎన్నికలు కావాలి. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించాం. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నాం. లంచాలు, వివక్ష లేకుండా పాలన అందిస్తున్నాం. నాడు-నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రుపురేఖలు మార్చాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియాన్ని అందుబాటులోకి తెచ్చాం' అని సీఎం జగన్ వివరించారు. నారా వారి పాలన మళ్లీ ఒప్పుకోమని ఏపీ ప్రజలు చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనపై అందరితోనూ చర్చించండి. ఇటు వైపు నేను ఒక్కడ్నే..అటు వైపు బాబు, దత్తపుత్రుడు, బీజేపీ, పరోక్షంగా కాంగ్రెస్. జగన్‌ను ఎదుర్కొనేందుకు ఇంతమంది తోడేళ్లు ఏకమయ్యారు. ఐదేళ్ల పాలనలో ఎన్నో మార్పులు తీసుకువచ్చాం. నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి అందించాం. 175కు 175 అసెంబ్లీ స్థానాలు.. 25కు 25 ఎంపీ స్థానాలు సాధించేందుకు ప్రజలు సిద్ధం. ఐదేళ్ల ఇంటింటి ప్రగతిని వచ్చే ఐదేళ్లుకూడా ముందుకు తీసుకెళ్తాం. 2 లక్షల 77వేల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశాం. 80 శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకే ఇచ్చాం. ఈ ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయి' అని సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు పేరు చెప్తే కరువు గుర్తుకొస్తుంది. బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు గుర్తుకొస్తాయి. గతంలో చంద్రబాబు రైతుల రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25వేల డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా?. నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. సింగపూర్‌కు మించి అభివృద్ధి చేస్తాన్నాడు.. చేశాడా?. 3 సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేయలేదు? మళ్లీ మరోసారి మోసం చేసేందుకు బాబు అండ్‌కో వస్తుంది. కొత్త రంగులు, కొత్త మోసాలతో బాబు మేనిఫెస్టో ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు అండ్‌కో పని దోచుకోవడం, పంచుకోవడమే' అంటూ సీఎం జగన్ మండిపడ్డారు. 58 నెలల్లో ప్రతి ఇంటి తలుపుతట్టి సంక్షేమం అందించాం. పిల్లల చదువుల గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేదు. నాడు నేడుతో ప్రభుత్వ స్కూల్స్ రూపురేఖలు మార్చాం. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చుతున్నాం. 3వేల ప్రొసీజర్స్ చేర్చి ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచాం. రాష్ట్రంలో 10,600 విలేజ్ క్లీనిక్స్ ఏర్పాటు చేశాం. జనసంద్రంలా వచ్చిన సైన్యం సిద్ధం అంటోంది. రైతులకోసం 10,700 ఆర్బీకే కేంద్రాలు ఏర్పాటు చేశాం. చంద్రబాబు మూసేసిన డెయిరీలను తెరిపించి పాడి రైతులను ఆదుకున్నాం. పేదల గుండెల్లో నాకు చోటు దక్కింది..అదే నాకు బహుమతి. పేదల బతుకుల్లో మార్పు కోసమే నా ఆరాటం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. 2014లో చంద్రబాబు రంగురంగుల హామీల ఇచ్చారు. సూపర్ సిక్స్ అంటూ మళ్లీ కొత్త హామీలు ప్రకటిస్తున్నారు. రైతు రుణమాఫీ,డ్వాక్రా రుణమాఫీ ఒక్కరూపాయి కూడా చేయలేదు.

# తాగునీటి సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 28:** త్రాగునీటి సరఫరా వనరుల పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి వనరులను ఉపయోగించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్స్, మండల ప్రత్యేక అధికారులు కలిసి సమన్వయంతో ప్రణాళిక రూపొందించాలని, త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నచోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో త్రాగునీటి సమస్య అధిగమించడానికి ఇతర త్రాగునీటి వనరులను వినియోగించుకోవాలని, సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డిపిఓ హరిప్రసాద్, జెడ్పి సీఈవో రమాదేవి, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కృష్ణారెడ్డి, సురేందర్, జిల్లా అధికారులు డీఈ, ఏఈలు పాల్గొన్నారు.



# అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యం

- అందుకే కాంగ్రెస్‌లో చేరబోతున్నా
- మేయర్ విజయలక్ష్మి ప్రకటన

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి28:** జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై క్లారిటీ ఇచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నట్లు విజయలక్ష్మి తెలిపారు. అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. మరోవైపు తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై బీఆర్ ఎస్ ఎంపీ కేకేశవరావు స్పందించారు. కాంగ్రెస్ లో చేరితే తప్పేంటని అన్నారు.. తాను కాంగ్రెస్ చేరడంపై ఇప్పటికిప్పుడే క్లారిటీ ఇవ్వలేనని బీఆర్ ఎష్ సీనియర్ నేత కేశవరావు చెప్పారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై స్పందించారు కేకే కుమారుడు విప్లవ్ కుమార్.బీఆర్?ఎస్ పార్టీలోనే ఉంటా.. కేసీఆర్ నాయకత్వంపై నాకు నమ్మకం ఉంది.ఇక కేకే, విజయలక్ష్మి పార్టీమార్పుపై వారు క్లారిటీ ఇచ్చాకే నేను స్పందిస్తానన్నారు విప్లవ్ కుమార్.

## మేడారం వెళ్లి వస్తుండగా తేనెటీగల దాడి

- 25మందికి తీవ్ర గాయాలు..దఆస్పత్రిలో చికిత్స

**నేటి ఫోకస్ న్యూస్, జనగామ-మార్చి28:** మేడారం వనదేవతల దర్శనానికి వెళ్లివస్తున్న వారిపై తేనెటీగలు దాడి చేశాయి. డీసీఎంలో ప్రయాణిస్తున్న వారిపై తేనెటీగలు మూకుముడిగా దాడి చేశాయి. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం సమయంలో వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి రఘునాథపల్లి సమీపంలో చోటుచేసుకుంది. దాడిలో దాదాపు 25 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.చికిత్స నిమిత్తం వారిని జనగామ జిల్లా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉండడంతో వారికి మాతశిశు సంక్షేమ ఆసుపత్రిలో డాక్టర్లు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. వారందరూ హైదరాబాద్ లోని అంబర్పేట్ కు చెందిన వారిగా గుర్తించారు. ప్రస్తుతం వారి హాస్పిటల్ లోనే ఉన్నారు.

# ఆస్తుల కాపాడుకోవడమే వివేక్ లక్ష్యం

## మండిపడ్డ బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్

**నేటి ఫోకస్ న్యూస్, గోదావరిఖని-మార్చి28:** కాంగ్రెస్ నేత వివేక్ వెంకటస్వామి కుటుంబానికి పేద ప్రజల బాధలు తెలియవని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆస్తులు కాపాడుకోవడం వివేక్ వెంకటస్వామి కుటుంబం ఆరాటపడుతుందని విమర్శించారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాల్క సుమన్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోతామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల తీసివేతకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. బీజేపీ గెలిస్తే బహుజనులు సర్వహక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలో ఈడీ దాడులు సరికాదని అన్నారు. పంటలకు నీరందక రైతులు నష్టపోతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ అంతా భూటకమని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను గద్దె దించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# రాజకీయ ఒత్తిడితో న్యాయవ్యవస్థకు ముప్పు

- న్యాయవ్యవస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు
- రాజకీయ ప్రయోజనాలకై న్యాయ వ్యవస్థపై ఒత్తిడి
- సీజేఐకి సంచలన లేఖ రాసిన 600మంది న్యాయవాదులు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మార్చి 28:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ కు దాదాపు 600 మంది ప్రముఖ న్యాయవాదులు సంచలన లేఖ రాశారు. తమను కొందరు వ్యక్తులు ఒత్తిళ్లకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమపైన న్యాయ వ్యవస్థ పైనా ఒత్తిడి తెచ్చేందుకు వారు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎంతో శ్రేష్ఠమైన న్యాయవ్యవస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా సహా దేశంలోని దాదాపు 600 మంది న్యాయవాదులు సీజేఐ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. కొందరు వ్యక్తులు పొలిటికల్ అజెండాతో తమ స్వార్థ ప్రయోజనాలు కోసమని న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చి.. దాని పరువు తీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆ లేఖలో వారు సీజేఐకి ఫిర్యాదు చేశారు. ఓ వర్గం న్యాయమూర్తులు తమని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారి పేర్లను ఎక్కడా వెల్లడించకుండా ఆరోపణలు చేశారు. కొందరు న్యాయవాదులు రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉంటూ వారి కేసులు వాదిస్తున్న వారి తీర్పును ప్రభావితం చేయడానికి ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. తీర్పును వారికి అనుకూలంగా మార్చుకునేందుకు వారు రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో కొన్ని సార్లు న్యాయమైన తీర్పు వెలువడే అవకాశం ఉండదని తెలిపారు. రాజకీయ నాయకులకు సంబంధించిన కేసుల విచారించే న్యాయవాదులను వారు టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసం తగ్గించేందుకు వారు తీర్పులపై తప్పుడు కథనాలను సృష్టిస్తున్నారని వెల్లడించారు. న్యాయవాదులు వారికి అనుకూలమైన తీర్పును వెల్లడించకపోతే.. వెంటనే వారు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసి తీర్పును, న్యాయవాదులను ప్రభావితం చేస్తున్నారని పేర్కొన్నారు. కోర్టు తీర్పును ప్రభావితం చేసే ఇటువంటి ఒత్తిళ్లను తిప్పకొట్టాలని కోరారు. న్యాయస్థానాలు కోసం నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. అయితే ఆ 600 మంది న్యాయవాదులు మార్చి 26న ఈ లేఖ రాసినట్లు సమాచారం.

## ఋణశేషం తీరేదెలా?

లోకానికి నా పరిచయం?
పూర్వజన్మ సుకృతమౌనో! కాదో! కానీ,
అది నా తల్లిదండ్రుల భిక్షే అని నేనంటాను!
చదువులమ్మ ఒడిలో చేరి
జ్ఞాన సర్వస్వాన్ని స్వంతం చేసుకున్న ఆ దృక్కోణం!
సమాజం నా కొసగిన అపూర్వ ఆదరణం! ఆభరణం!!

నా మేథోమథనాన్ని చిలికితేనే !
నా బతుకు దీపం వెలిగింది! కానీ,
అలా ఆర్తులకు సేవ చేసే భాగ్యం మాత్రం
గురుముఖతః అందిన సౌభాగ్యమే కాదా!

చివరంటా చేదోడు వాదోడుగా
కుటుంబ బరువు బాధ్యతల్లో అన్నీ తానై
తలమునకలై తనువు అర్పించిన
కొవ్వొత్తి త్యాగాన్ని మరపించిన
నా అర్ధాంగి ఋణాన్ని ఎలా!
కొలువగలను?మరెలా తీర్చగలను?

సృష్టిలో మనసా,వాచా,కర్మణా
అపూర్వ చేయూత నిచ్చిన
ప్రకృతిమాత అభయ హస్తం!
ఎన్నెన్ని జన్మల ఋణశేషమో మరి?

కష్టసుఖాల్లో ఈతిబాధల్లో
నా వెంట నడిచిన అశేష స్నేహ బంధువర్గం
వారిచ్చిన సలహాల వెలను ఎలా తూచగలను?
ఆహార ఉత్పత్తిలో అగ్రగణ్యులై
అహరహం స్వయంకృషినే నమ్మి
పౌష్టికాహారం అందించిన రైతు బాంధవులెందరో!
మరోపక్క శతమానం భవతి ఆశీర్వచన ప్రోక్తలకు
ఆరోగ్యమస్తు దీవనార్తులకు
నా జీవన గమనంలో ప్రత్యక్షంగా పరోక్షంగా
పరోపకార గుణసంపన్నులెందరో!మరెందరో!!
వారి ఋణశేషం తీరేదేలా?
కృతజ్ఞతా భావం అర్పిస్తే సరా?



– పరాంశీకుశం
రఘు నారాయణ
తొర్రూరు,
మహబూబాబాద్ జిల్లా
చరవాణి సంఖ్య:
9949749987

# జేఈఈ మెయిన్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు


## ఏప్రిల్ 4న ప్రారంభమై ఏప్రిల్ 12వరకు పరీక్షలు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మార్చి 28:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జేఈఈ మెయిన్ 202 సెషన్ 2 పరీక్షల తేదీలను మరోసారి సవరించింది. తాజాగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం.. జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఏప్రిల్ 4న ప్రారంభమై ఏప్రిల్ 12న ముగుస్తాయని తెలిపింది. జేఈఈ మెయిన్ 2024 సెషన్ 2 కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కొత్త పరీక్షల తేదీల షెడ్యూల్ ను వెబ్ సైట్ లో చూడవచ్చు. తొలుత పరీక్షల షెడ్యూల్ ను విడుదల చేసినప్పుడు ఏప్రిల్ 1 నుంచి 15 మధ్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్న ఎన్టీఏ.. ఆ తర్వాత ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. బోర్డు పరీక్షల కారణంగా.. తాజాగా ఆ షెడ్యూల్ లో స్వల్ప మార్పు చేసింది.తాజా షెడ్యూల్ ప్రకారం.. %జీజుఖ% మెయిన్ ఏప్రిల్ 2024 సెషన్ పేపర్ 1 (%దీ.జు./దీ.ుఎవిఎష్ట%) పరీక్ష ఏప్రిల్ 4, 5, 6, 8, 9 తేదీల్లో జరగనుంది. పేపర్ 2 పరీక్ష ఏప్రిల్ 12న నిర్వహించనున్నారు. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి షిఫ్టు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో షిఫ్టు పరీక్షలు జరుగుతాయి. పేపర్ 2 పరీక్ష మాత్రం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకే నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12న.. పేపర్ 2%ూ (దీ. ూతీఎష్ట%), పేపర్ 2%దీ (దీ.శ్రీఖఅఱఅఅస్త్ర%), పేపర్ 2%ూ ఔ 2దీ (దీ.ూతీఎష్ట ఔ దీ%. ప్లానింగ్ రెండూ) మొదటి షిఫ్ట్‌లో ఉదయం 9:00 నుండి 12:30 వరకు నిర్వహించబడతాయి. దేశం వెలుపల ఉన్న 22 నగరాలతో సహా దేశవ్యాప్తంగా 319 నగరాల్లోని వివిధ కేంద్రాలలో జేఈఈ పరీక్షలు నిర్వహిస్తారు.

# ఏసుక్రీస్తు త్యాగానికి నిదర్శనం గుడ్‌ఫ్రైడే

## క్రైస్తవులకు తెలుగు రాష్ట్రాల సిఎంల శుభాకాంక్షలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి28:** గుడ్‌ఫ్రైడే సందర్భంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు జగన్, రేవంత్ రెడ్డిలు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ, ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యేసు క్రీస్తు త్యాగాన్ని ధైర్యాన్ని గుర్తు చేసుకున్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆయన క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియచేశారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ, ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులందరూ ఘనంగా జరుపుకోవాలని సిఎం రేవంత్ సూచించారు. మానవాళి కోసం కరుణామయుని మహాత్యాగమే గుడ్ ఫ్రైడే.. జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 'ఏసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు. ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని సీఎం పేర్కొన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం.. ఇవన్నీ తన జీవితం, బోధనలు ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలు అని సీఎం జగన్ అన్నారు.



# నూతన వధూవరులకు తండ్రి కొడుకుల ఆతిథ్యం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ఖిల్లా ఘనపురం గణపురం మండలం సోలిపూర్ గ్రామంలో గురువారం జరిగిన ఓ పెళ్లికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి ఆయన తనయుడు ఏపీఐసీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డిలు వేర్వేరుగా వెళ్లి ఆతిథ్యం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మహేష్ అనే యువకుడు సోలిపూర్ గ్రామంలో పెళ్లి చేసుకున్నాడు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి తో పాటు ఆయన తనయుడు ఆదిత్య రెడ్డిని తన పెళ్లికి ఆహ్వానించడంతో వారిరువురు వేరువేరుగా వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షులు బాల్ రెడ్డి, శ్యామ్, సయ్యద్, దేవన్న యాదవ్, నరేందర్, బాలయ్య పాల్గొన్నారు.




# ఈదుల చెరువు ఆయకట్టు రైతులకు సహకారం అందిస్తా!

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి):** మెట్ పల్లి పరిధిలోగల ఈదుల చెరువు ఆయకట్టు రైతులకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. 6వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మత్స్యకార కమిటీ అధ్యక్షులు నందిమల్ల యాదయ్య అధ్యక్షతన రైతుల కోరిక మేరకు గురువారం ఈదుల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఈదుల చెరువు నుండి దిగువన ఉన్న రంగం గడ్డ నందిమల్ల గడ్డ వేపులగడ్డ మెట్టుపల్లి మెట్టుపల్లి తండా లకు మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోస్తే రెండు వేల ఎకరాలకు తాగునీరు అందుతుందని రైతులు చిన్నారెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ మేరకు చిన్నారెడ్డి స్పందిస్తూ ఈదుల చెరువు ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా మోటార్లను నీరు నిల్వ ఉండే చోటికి తరలించి పంటలను కాపాడాలని సూచించారు. నీరు నిల్వ ఉండే చోటకు పైప్ లైన్లు, మోటార్ల ఖర్చు ఎంతైనా ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి, రాగి వేణు, మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం, బాలరాజు కురుమూర్తి నాగన్న రాజు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి వెళ్లే ముందు విలేకరులతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఇంటికి సాగనంపిన విధంగానే ఈసారి కూడా బిఆర్ఎస్ అభ్యర్థికి ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టబోతున్నారని జోస్యం చెప్పారు. ఎన్నికల అఫిడవిట్ లో నవీన్ రెడ్డి తనపై 26 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పేర్కొన్నాడని అలాగే తమ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిపై ఒక్క కేసు కూడా లేదని గుర్తు చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తిపై ప్రత్యేక అభిమానం ఉందని ఆయన ఆశయాలకు అనుగుణంగా తాము నడుస్తూ అధిక మెజారిటీ సాధిస్తామన్న దీమా ఉందని చెప్పారు.

# బండి సంజయ్‌పై కేసు నమోదు

- బెదిరింపులకు లొంగేది లేదన్న బండి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి28:** మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్ పై కేసు నమోదైంది. చెంగిచర్లలో పిట్టల బస్తి బాధితులను పరామర్శించడానికి బండి సంజయ్, అతని అనుచరులు రాగా, పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. తోపులాటలో కింద పడిన నాచారం సీఐ నందిశ్వర్ రెడ్డికి గాయాలయ్యాయి. సీఐ ఫిర్యాదుతో బండి సంజరుతో పాటు మరో పది మందిపై 332, 353, 143, 149 ఐపీసీ 3, 4పీడీపీపీఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై బండి సంజయ్ మండిపడ్డారు. ఇదేమనా పాక్‌లో ఉందా అని అన్నారు. కేసులకు బెదరింపులకు లొంగబోమని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

# నేడు టిల్లు స్క్వేర్ విడుదల..




అందరి చూపులు ఇప్పుడు అనుపమ పరమేశ్వరన్ పైనే వున్నాయి. ఆమె నటించిన 'టిల్లు స్క్వేర్' సినిమా శుక్రవారం విడుదలవుతోంది. ఈమధ్యకాలంలో అనుపమకు పెద్ద బ్రేక్ అయితే ఏమీ రాలేదు, అలాగే పెద్ద సినిమాల ఆఫర్స్ కూడా లేవు. అనుపమ మంచి ప్రతిభ కల నటి, తెలుగులో తన గొంతుకు తనే డబ్బింగ్ చెప్పుకునే నటీమణుల్లో అనుపమ ముందుంటారు. ఈ 'టిల్లు స్క్వేర్' లో సిద్ధు జొన్నలగడ్డ పక్కన కథానాయికగా నటించింది. ఇంతకు ముందు సిద్ధు నటించిన 'డీజే టిల్లు' పెద్ద విజయం సాధించటం, ఆ సినిమాకి ఇది సీక్వెల్ గా రావటం, ఈ సినిమాకి లాభదాయకం అని అంటున్నారు. ఇక ఇంతవరకు అన్ని సినిమాలలో అనుపమ తన నటనతో ఎక్కువమంది ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. సామజిక మాధ్యమాల్లో కూడా ఆమెకి విశేషమైన పేరు వుంది, అందుకే ఆమెకి చాలా ఎక్కువమంది ఫాలోవర్స్ కూడా వున్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో ఆమెకి 16 మిలియన్ ఫాలోవర్స్ వున్నారంటే మాటలు కాదు. అనుపమ గ్లామరస్ నటి కూడా, కానీ ఆమె ఎప్పుడూ పరిధి దాటకుండా ఇంతవరకు అన్ని సినిమాలలో కనిపించింది. మరి ఏమైందో ఏమో కానీ, 'టిల్లు స్క్వేర్' లో ఈ గ్లామర్ డోసు అనుపమ కావాలనే ఎక్కువ చేశారు అని అటు సామాజిక మాధ్యమాల్లో, ఇటు పరిశ్రమలో టాక్ నడుస్తోంది. విడుదలైన ఈ సినిమా ప్రచార వీడియోల్లో చూస్తే అందులో అనుపమ ఇంతకు ముందు చేసిన సినిమాలతో పోలిస్తే ఈ సినిమాలో గ్లామర్ డోసు బాగా పెంచినట్టు కనపడుతోంది. అయితే ఆమె అభిమానులు చాలామంది ఆమెని అలా చూసి బాగా హర్ట్ అయ్యారు అని ఆమె సామాజిక మాధ్యమాల్లో వాళ్ళు పెట్టిన కామెంట్స్ చూస్తేనే అర్థం అయిపోతోంది. ఆమె ఎందుకు ఈ సినిమా చేసినట్టు, కేవలం తనకి పెద్ద ప్రాజెక్టులు రావటం లేదని ఈ సినిమా ఒప్పుకున్నారు అనే టాక్ కూడా ఒకటి పరిశ్రమలో నడుస్తోంది.కొన్ని రోజుల క్రితం 'టిల్లు స్క్వేర్' ప్రచారానికి అనుపమ వచ్చినప్పుడు ఆమెకి విశేష స్పందన వచ్చింది. అలాగే ఎక్కువమంది ఆమె ఈ ప్రచార చిత్రాలలో కన్పించిన ఆ ముద్దు సన్నివేశం, గ్లామర్ డోసు పెంచారా లాంటి వీటిపై ప్రశ్నలు అడిగారు. అదే సమావేశంలో ఆమె 'టిల్లు స్క్వేర్' సినిమా ప్రచారాలు ఇక మిస్ అవును, అన్నిటికీ వస్తాను అని చెప్పారు. కానీ ఆసక్తికరం ఏంటంటే నిన్న జరిగిన ఆ సినిమా ప్రీ విడుదల వేడుకకి ఆమె డుమ్మా కొట్టారు. మిస్ అయ్యారు.

## అమెజాన్ ప్రైమ్‌లోకి మస్త్ షేడ్స్ ఉన్నాయ్..రా..



టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ అభినవ్ గోమఠం గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. మళ్లీరావా చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి 'ఈ నగరానికి ఏమైంది', 'మీకు మాత్రమే చెప్తా', 'ఇచ్చట వాహనములు నిలపరాదు' సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. అయితే అభినవ్ గోమఠం తాజాగా నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా..!' ఈ సినిమాకు తిరుపతి రావు దర్శకత్వం వహించగా.. వైశాలి రాజ్, లావణ్య రెడ్డి కథనాయికలుగా నటించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 23న విడుదలై మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా మార్చి 29 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గోదావరి ప్రాంతంలో ఉన్న ఒక చిన్న పలెటూళ్లో మనోహర్ (అభినవ్ గోమఠం) అనే వ్యక్తి గొప్ప పెయింటర్ అవ్వాలని.. అలాగే తన ఊరిలోనే దానిపై మంచి బిజినెస్ పెట్టి లైఫ్ లో సెటిల్ అవుదామని కలలు గంటూ ఉంటాడు. ఈ క్రమంలో పరిచయమైన ఉమాదేవి తన కి ఎలా సహాయపడింది. మధ్యలో వీళ్ళ లవ్ ట్రాక్ ఏంటి? అసలు మనోహర్‌కు తాను కలలు గన్న జీవితం దొరుకుతుందా లేదా అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై వంశీ నందిపాటి సమర్పణలో ఆరేం రెడ్డి, ప్రశాంత్, భవాని కాసుల ఈ సినిమాను నిర్మించారు.

## గీ గోవిందం కాంబోలో ఫ్యామిలీ స్టార్

'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ రిలీజ్ వేడుకలో చిత్ర దర్శకుడు పరశురామ్, నిర్మాత దిల్‌రాజు సందడి చేశారు. నగరంలోని శ్రీరాములు థియేటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ అభిమానులతో కలిసి ట్రైలర్ వీక్షించారు. అనంతరం చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు పరశురామ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫ్యామిలీ స్టార్' విడుదల య్యాక.. ఈ చిత్రాన్ని, ఇందులోని నటీనటు లను తెలుగు ప్రేక్షకులు కొన్నేళ్లపాటు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ.. గీత గోవిందం' కాంబోలో వస్తోన్న చిత్రమిది. ఆ స్థాయిలో వినోదం ఉండనుంది. ్ష ÷ట్స్, కామెడీ, భావోద్వేగాలు అన్నీ కలిపిన పక్కా సమ్మర్ ఎంటర్‌టైనర్ ఇది. ఒక కుటుంబాన్ని ఉన్నతస్థాయికి తీసుకువెళ్లే ప్రతీ మనిషి ఫ్యామిలీ స్టారే. ఈ సినిమా చూశాక చాలామంది ఫ్యామిలీస్టార్స్‌లా మారతారు. నన్ను దిల్‌రాజుగా మార్చిన 'దిల్' సినిమా ఏప్రిల్ ఐదో తేదీనే విడుదలైంది. దాదాపు 21 ఏళ్ల తర్వాత అదే డేట్‌లో ఈ సినిమా రానుంది. యూనివర్సల్ కంటెంట్‌తో వస్తోన్న చిత్రమిది. తప్పకుండా అందరూ ఎంటర్‌టైన్ అవుతారని అన్నారు. తిరుపతిలో ట్రైలర్ రిలీజ్ సెలబ్రేషన్స్ చేయనున్నట్లు చెప్పారు.




## నవీన్ పొలిశెట్టికి యాక్సిడెంట్



హీరో నవీన్ పోలిశెట్టికి అమెరికాలో బైక్ యాక్సిడెంట్ అయినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం తన తదుపరి సినిమా నిమిత్తం అమెరికాలో ఉన్న నవీన్ పోలిశెట్టి.. అక్కడ బైక్‌పై వెళుతుండగా.. బైక్ స్కిడ్ అవడంతో పడిపోయాడని, చేతికి బలమైన దెబ్బ తగిలినట్లుగా సమాచారం. ఆయనను రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్స్ సూచించారని తెలుస్తోంది. అయితే ఈ యాక్సిడెంట్ జరిగి రెండు మూడు రోజులు అవుతున్నా.. ఇంత వరకు బయటికి రాలేదు. నవీన్ పోలిశెట్టి తన టీమ్‌కి ఈ విషయం తెలియ జేయడంతో.. అతనికి యాక్సిడెంట్ అయినట్లుగా వార్తలు బయటికి వచ్చాయి. ఈ యాక్సిడెంట్‌కి సంబంధించి నవీన్ పోలిశెట్టి మాత్రం ఎక్కడా స్పందించలేదు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', 'జాతిరత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాలతో నవీన్ పోలిశెట్టి హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఎప్పుడూ నవ్వుతూ ఉంటూ.. తన చుట్టూ ఉన్నవారిని నవ్విస్తూ ఉండటం నవీన్ స్పెషాలిటీ. అందుకే ఆయనకు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. సినిమాల విషయానికి వస్తే.. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమా తర్వాత నవీన్ పోలిశెట్టి రెండు సినిమాలకు సైన్ చేశారు. ఒకటి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో కాగా, రెండోది ్గ ÷న్ స్క్రీన్స్ బ్యానర్‌లో ఉండనుంది. ప్రస్తుతం సితార బ్యానర్‌లో చేయాల్సిన సినిమాకు సంబంధించి స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని తెలుస్తోంది.